క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

కట్టంగూర్ : టీఎస్ యూటీఎఫ్ కట్టంగూర్ మండల నూతన కమిటీని శుక్రవారం నల్లగొండలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో జరిగిన మహాసభలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పుట్ట రాములు, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా యువి కనకదుర్గ, పోషం సైదులు, కోశాధికారిగా కొండ్ర నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల మహిళా కమిటీ కన్వీనర్‌గా సౌజన్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కక్కిరేణి శ్రీనివాసులు, మండల కార్యదర్శులుగా జె.మీనయ్య, పి మాణిక్యం, ఎం నాగేశ్వర్‌రావు, ఎ.శైలజ, డి జగదీష్‌లు ఎన్నికయ్యారు.

వరి కొయ్యలను పొలంలోనే కలియదున్నాలి

నార్కట్‌పల్లి : రైతులు తమ పొలంలో ఉన్న వరి కొయ్యలను కాల్చివేయకుండా పొలంలోనే కలియదున్నాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్‌కుమార్ సూచించారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరికోత అవశేషాలు, దహనంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఏఈఓ నవీన్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకుడు బొల్లెపల్లి కొండయ్య అనారోగ్యంతో శుక్రవారం చెందాడు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, పలువురు నాయకులు కొండయ్య మృతదేహాన్ని సందర్శించి సీపీఎం జెండా కప్పి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, లకపాక రాజు, కోట లింగయ్య, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెంకు చెందిన పోలె రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం జరిగిన రాములు దశదిన కర్మలో గ్రామస్తులు పాల్గొని బాధిత కుటుంబానికి రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు.

డాటా ఎంట్రీ పకడ్బందీగా చేయాలి

మర్రిగూడ : సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంజేఆర్ బీఈడీ కళాశాలలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాటా ఎంట్రీ చేసే సమయంలో ఏమైనా సందేహాలు ఉన్నా, ఎన్యుమరేటర్లు రాసిన పదాలు అర్థం కాకపోయినా సర్వే చేసిన సిబ్బందిని సంప్రదించి వివరాలు ఎంట్రీ చేయాలని సూచించారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 98శాతం సర్వే పూర్తయినట్లు తెలిపారు. ఎంపీడీఓ జి.చినముసయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నల్లగొండ రూరల్: బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని అప్పాజిపేట, కంచనపల్లి, దీపకుంట గ్రామాల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 200 సభ్యత్వాలు చేయాలన్నారు. జాయింట్ కన్వీనర్ పిల్లి రామరాజు, సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, మహేష్‌గౌడ్, వెంకట్, నాగరాజు, యాదగిరి, లింగస్వామి, అమరేందర్, రాజేష్ పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయ నిర్మాణానికి విరాళం

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి స్మారక భవనానికి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త అర్థం కృష్ణమాచారి రూ.లక్ష చెక్కును విరాళంగా శుక్రవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎం కార్యాలయ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు కంప్యూటర్ కోచింగ్, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం శిక్షణ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, చెరుకు పెద్దులు, కల్లూరి యాదగిరి, యాదమ్మ, దండు రవి, ఐలయ్య, అమానుల్లాఖాన్, నరేష్, గోపి పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

నల్లగొండ టౌన్ : నల్లగొండ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 సంవత్సరంలో మాస్టర్ ప్లాన్ బ్లూ ప్రింట్‌ను విడుదల చేశారని గుర్తు చేశారు. దానిపై సమీక్షించి పూర్తిస్థాయి మాస్టర్ ప్లాన్ ప్రవేశపెట్టాల్సిన మున్సిపాలిటీ పాలకవర్గం పదేళ్లు గడిచినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, భూతం అరుణ, నగేష్, గుండాల నరేష్, సైదాచారి, అశోక్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాల అభివృద్ధికి సహకరిస్తా


ఎన్జీ కాలేజీలో ఎన్‌సీసీ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రులు


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, వాటర్ కూలర్లను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, అధ్యాపకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

నల్లగొండ రూరల్: విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో వాటర్ ప్లాంట్‌ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎన్జీ కాలేజీలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

- తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం ప్రాజెక్టులో 4.30 లక్షల చేప పిల్లలను శుక్రవారం ఆయన వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వందల కోట్ల రూపాయలు వెచ్చించి చెరువులు, కుంటల్లో ఉచితంగా చేపపిల్లలను వదులుతోందన్నారు. అందులో భాగంగానే అడ్లూరు చెరువులో 1.77 లక్షలు, గురుజాల చెరువులో 1.35 లక్షల చేపపిల్లలను వదులుతున్నామన్నారు. శాలిగౌరారం ప్రాజెక్టు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల గడువు ముగిసినందున త్వరితగతిన నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అదేవిధంగా వల్లాల, మనిమద్దె గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి చరిత, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, వ్యవసాయ అధికారి సౌమ్యశృతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, పాదూరి శంకర్‌రెడ్డి, అన్నెబోయిన సుధాకర్, గూని వెంకటయ్య, వెంకటరమణారెడ్డి, షేక్ ఇంతియాజ్, బండారు మల్లయ్య, చింత ధనుంజయ్య, నోముల జనార్దన్, మల్లయ్య, దేవేందర్, వెంకటేశ్వర్లు, అంజయ్య, నరేశ్, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


శాలిగౌరారం ప్రాజెక్టులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సత్యసాయి సేవా కేంద్రంలో మహా లింగార్చన

రామగిరి(నల్లగొండ): సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గణపతి డివోషనల్ సొసైటీ, శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో శుక్రవారం మహా లింగార్చన కార్యక్రమం నిర్వహించారు. 365 మట్టి లింగాలకు అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో పి.విశ్వేశ్వర్, అర్చకులు దేవులపల్లి నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల, కుర్మలు నిజాయితీకి మారుపేరు


సదర్ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


పోతురాజుల విన్యాసాలు


ర్యాలీ నిర్వహిస్తున్న గొల్ల,కుర్మలు

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: గొల్ల, కుర్మలు నీతి నిజాయితీకి మారుపేరని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల గొల్ల,కుర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడులో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏ కులం వారైనా ఐక్యంగా ఉండి ముందుకు సాగితే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని, ఆ ఐక్యత గొల్ల, కుర్మల్లో ఉందన్నారు. రాష్ట్రంలో గొల్ల, కుర్మలకు కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా పెద్దపీట వేస్తోందన్నారు. నియోజకవర్గంలోని గొల్ల, కుర్మలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇస్తానన్నారు. నియోజకవర్గంలో గొల్ల, కుర్మల భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించడంతోపాటు తనవంతుగా భవన నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిర్వహించే సదర్ ఉత్సవం మారుమూల మునుగోడులో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న గొల్ల, కుర్మలు రాజకీయంగా ఎదగాలని, అందుకు అన్ని పార్టీలు అవకాశం కల్పించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మించబోయే యాదవ భవనానికి ఎవరైనా ప్రజాప్రతినిధి నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సదర్ ఉత్సవంలో దున్నపోతుల విన్యాసాలు, ఒగ్గు, కోలాటం కళాకారులు ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, దూదిమెట్ల బాలరాజుయాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, జక్కలి ఐలయ్యయాదవ్, బూడిద లింగయ్యయాదవ్, లోడంగి గోవర్ధన్, జాల వెంకన్న, తిరిపారి వెంకన్న, మాలిగ యాదయ్య, కర్నాటి స్వామి, బీసం విజయ్, పెంబళ్ల జానయ్య, తాటికొండ సైదులు, సాగర్ల లింగస్వామి, దోటి నారాయణ, మందుల బీరప్ప, బెల్లి పూర్ణ, నక్క వెంకన్న, దోటి మహేష్ పాల్గొన్నారు.

'ప్రశ్నిస్తే కేసు ఎలా పెడతారు'

నల్లగొండ: తన భర్త ఇంటికి వెళ్లి ప్రశ్నించినందుకు నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు ఎలా నమోదు చేస్తారని డీఈఓ భిక్షపతి మొదటి భార్య మాధవి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇన్నాళ్లు తనకు న్యాయం చేస్తాడని ఊరుకున్నానని, ఇప్పుడు నమ్మకం కోల్పోయింది కాబట్టే ప్రశ్నించానని తెలిపారు. ఈ విషయమై ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడంతోపాటు జాతీయ మహిళా కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. అవసరమైతే న్యాయం జరిగేవరకు నిరాహార దీక్ష చేపడతానని పేర్కొన్నారు. తనకు మద్దతు తెలిపిన వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఐద్వా నాయకురాలు ప్రభావతి మాట్లాడుతూ మాధవికి న్యాయం జరిగే వరకు తాము తోడుగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో బకరం శ్రీనివాస్, పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాధవిపై టూటౌన్ పీఎస్‌లో కేసు నమోదు

గురువారం డీఈఓ ఇంటికి వెళ్లి డీఈఓపై చేయి చేసుకోవడంతోపాటు ఆయన అక్కపై చేయి చేసుకున్నందుకు టూటౌన్ పోలీసులు మాధవిపై కేసు నమోదు చేశారు. 448, 311 సెక్షన్ల కింద మాధవిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత


చిట్యాల: పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం


మర్రిగూడ : పూజలో పాల్గొన్న మాలధారులు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఏర్పుల నర్సింహ నివాసంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అయ్యప్పస్వామి మాలధారణ దీక్షలతో భక్తిభావం పెంపొందడంతోపాటు క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేశ్, గంట్ల రవీందర్‌రెడ్డి, గుత్తా లవకుమార్‌రెడ్డి, సాగర్ల నాగరాజు, బడే లింగయ్య, సైదులు, తిరుమలేష్, మహేష్, యాదయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ మండలం యరగండ్లపల్లిలో..

మర్రిగూడ : సామాజిక కార్యకర్తలు పులిమామిడి నరసింహారెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి శుక్రవారం మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో రూ.38వేల విలువగల ఇత్తడితో చేసిన అయ్యప్పస్వామి విగ్రహం, 18 మెట్లను వారు అయ్యప్ప మాలధారులకు అందించారు. ముందుగా అయ్యప్ప మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సుప్రీంకోర్టు తీర్పు అమలుకు సహకరించాలి


చిట్యాల: మాట్లాడుతున్న డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు

చిట్యాల: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకు రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ సహకరించాలని డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు కోరారు. చిట్యాలలో శుక్రవారం జరిగిన చిట్యాల మండల స్థాయి మాదిగ కుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ జరకపోవడంతో మాదిగ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారన్నారు. నల్లగొండలో శనివారం జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, దుబ్బ కుమారస్వామి, వర్కాల గాలిబ్, దేశపాక రాజేష్, జిట్ట చంద్రకాంత్, గంగారపు గణేశ్, జిట్ట చిన్నస్వామి, పోలిమెర దశరథ, జన్నపాల శ్రీను, మేడి శ్రీను, బుస్సు మధుసూదన్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ మహాసభ

శాలిగౌరారం: నల్లగొండలో ఈనెల 23న జరగనున్న ఎమ్మార్పీఎస్ మహాసభకు మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునిల్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండారు మలయ్య, సిరుపంగి రాములు, నరిగె నర్సింహ, చింత ధనుంజయ్య, ఎర్ర రాజు, సైదులు, వేముల శ్రీకాంత్, బట్ట భిక్షం, శ్రీను, నర్సింహ, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : నల్లగొండలో శనివారం జరిగే మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని పందెనపల్లి మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల అంజయ్య, ఎడ్ల పెద రాములు, చింత వెంకటనర్సయ్య, చిత్రం శంకర్, మర్రి రాజరత్నం, ఉప సర్పంచ్ ఊట్కూరి శ్రీను, మహేశ్వరి, మేడి నాగార్జున్, బండారి శంకర్, విజయ్, విష్ణు, మైనం అంబేద్కర్, శంకర్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

26న మండల కేంద్రాల్లో నిరసనలు

చండూరు(గట్టుప్పల్) : ప్రధాని మోదీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, పేదల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండా శ్రీశైలం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీను, బండారి కృష్ణయ్య, బాబు కుమార్, పబ్బు మారయ్య, యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న జిల్లా కేంద్రంలో చేపట్టనున్న నిరసన ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో శుక్రవారం ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి విడుదల చేశారు. బొమ్మగాని భిక్షపతి, రాంరెడ్డి, వెంకటేష్, విక్రమ్, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు


జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

నకిరేకల్ : నవంబర్ మాసంలో జన్మించిన పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలను శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులోఉన్న రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. రిటైర్డు ఉద్యోగి ముస్కు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంఘం నూతన భవన నిర్మాణం కోసం రూ.50 వేలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. రిటైర్డు ఉద్యోగి మిట్ట లక్ష్మారెడ్డి వంద బస్తాల సిమెంట్ ఇస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా జన్మదినం జరుపుకుంటున్న పులిపాటి సత్తయ్య, దేవసాయం, ఆంజనేయులు, ఇంద్రాసేనారెడ్డిలను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం, కందాల పాపిరెడ్డి, కందుల సోమయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో అసంపూర్తిగా స్త్రీశక్తి భవనం


అసంపూర్తిగా ఉన్న స్త్రీ శక్తి భవనం

మునుగోడు: మండల కేంద్రంలో 2013లో మొదలుపెట్టిన స్త్రీ శక్తి భవన నిర్మాణం ఏళ్లు గడిచినా నేటికీ పూర్తి కాలేదు. మునుగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మహిళా సంఘాల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. 2013లో ఉపాధిహామీ నిధుల నుంచి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయగా.. అప్పటి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పనులు ప్రారంభించారు. ఆ పనులు అడపాదడపా కొనసాగాయి. ఏడాది క్రితం వరకు పనులు చేపట్టడంతో దాదాపు 80 శాతం పనులు పూరయ్యాయి. మిగిలిన పనులు నేటికీ పూర్తిచేయకపోవడంతో ఆ భవనం ప్రారంభించక ముందే శిథిలమయ్యే ప్రమాదం ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని భవన నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

ఘనంగా కుంకుమార్చన


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నకిరేకల్ : పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులు బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, బ్రహ్మదేవర లక్ష్మయ్య ఆధ్వర్యంలో కుంకుమార్చన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు.

దివ్యాంగుల క్రీడా పోటీలు


చెస్ పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులు

నల్లగొండ: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రెండోరోజు శుక్రవారం జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించారు. 18 సంవత్సరాల నుంచి 54 ఏళ్ల వారికి క్యారమ్స్, చెస్, షార్ట్‌పుట్, రన్నింగ్, వీల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన దివ్యాంగులను ఈ నెల 25 నుంచి రాష్ట్రస్థాయిలో జరిగే దివ్యాంగుల ఆటల పోటీలకు పంపిస్తామని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విమల, హరిత వెంకట్‌రెడ్డి, సునీత, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలి

మునుగోడు: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. శుక్రవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, గుర్జ రామచంద్రం, బి.లాలు, పాండు, యాదయ్య, వెంకన్న, లింగయ్య, దయాకర్, కైలాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

నకిరేకల్ : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరగబోయే సీపీఎం జిల్లా 21వ మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో శుక్రవారం సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, ఇందిర, వంటెపాక కృష్ణ, నాగమణి, సాకుంట్ల నర్సింహ, సిరికొండ శివ, గురజ స్వరుప పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

కట్టంగూర్ : మిర్యాలగూడలో డిసెంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించే సీపీఎం బహిరంగ సభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం కట్టంగూర్‌లో పార్టీ మండల నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జాల రమేష్, కట్ట బక్కయ్య, ఊట్కూరి యాదయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరి సైదులు, వేముల బాలకృష్ణ, చిలుకల కృష్ణయ్య ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నల్లగొండ టౌన్: ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్న కుంబాలపల్లి పెంటమ్మకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.4 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం కంబాలపల్లి ఆనంద్ అందజేశారు. వస్కుల నరేష్, కంబాలపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.


పాటలు పాడుతున్న సాంస్కృతిక సారథి కళాకారులు


బతుకమ్మ నృత్య రూపకం


నల్లగొండలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో నృత్యం చేస్తున్న కళాకారులు